జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP    సంపుటి : 1    సంచిక: 106    మంగళవారం 9 సెప్టెంబరు – 2025    పేజీలు : 8    వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## ఆలయాల అభివృద్ధిపై సమీక్ష.. సీఎం కీలక ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 08(సందేశం టైమ్స్) : మేడారం అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లో మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌లను సీఎంకు ఉన్నతాధికారులకు వివరించారు.అలాగే మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను సైతం సీఎం పరిశీలించారు. ఆ తర్వాత ఆదేశాలు జారీ చేశారు. అలాగే పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్‌తోపాటు పార్కింగ్ వసతులు ఉండాలని సూచించారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాల వారీగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## నియోపోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభించిన సీఎం



రంగారెడ్డి, సెప్టెంబర్ 08(సందేశం టైమ్స్) : కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన.. నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి.

మిగతా 2లో...

## మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికితను అభినందించిన సీఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబర్ 08:(సందేశం టైమ్స్) మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తి ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు.

మిగతా 2లో...

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట, పరువునష్టం దావా కేసు విచారణకు సుప్రీం నిరాకరణ




ఇంటర్నెట్ డెస్క్ సెప్టెంబరు8(సందేశం టైమ్స్) : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రేవంత్‌పై టీబీజేపీ దాఖలుచేసిన పరువునష్టం దావా కేసు విచారణకు సుప్రీం నిరాకరించింది. సీఎం రేవంత్‌పై టీబీజేపీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాగా, సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ బీజేపీ సుప్రీంకోర్టులో వేసిన పరువు నష్టం పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది.

## సూర్యాపేట SP నరసింహం – నేరాలపై కఠిన చర్యలు, సేవా కార్యక్రమాలతో ప్రజల విశ్వాసం గెలుచుకున్న అధికారి



సూర్యాపేట, సెప్టెంబరు8(సందేశం టైమ్స్) జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నరసింహం బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చట్టం–శాంతి పరిరక్షణలోనే కాకుండా, నేర నియంత్రణలో కూడా విశేష కృషి చేస్తున్నారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సమాజంలో అవగాహన కల్పించడంలో ఆయన ముందున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా విని వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత.

4 లో...

## వాస్తవాలు చెబితే.. తప్పు పట్టిన బీఆర్ఎస్




హైదరాబాద్, సెప్టెంబర్ 08:(సందేశం టైమ్స్) బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు.మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు.తెలంగాణలో పాలనతోపాటు ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరం..

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : రేపు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే.

బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్– బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది.

మిగతా 2లో...

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు ఎటువైపు.. మంత్రి పొన్నం ప్రశ్నల వర్షం



హైదరాబాద్, సెప్టెంబరు8(సందేశం టైమ్స్) : కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని.. ఇప్పుడు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు ఎటువైపో చెప్పాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు.

మిగతా 2లో...

## నియోపోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభించిన సీఎం

నియో పోలీస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలీస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ ఉంటుందని పేర్కొంటున్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలీస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట, పరువునష్టం దావా కేసు విచారణకు సుప్రీం నిరాకరణ

2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీజేపీ ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపిస్తూ ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు గతేడాది హైదరాబాద్ ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని రేవంత్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. దీనిపై కోర్టు ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్–125 కింద కేసు కొనసాగుతుందని కోర్టు తెలిపింది. దీంతో రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ ప్రసంగాలు అతిశయోక్తులతో ఉంటేవేనని, వాటిని పరువు నష్టంగా పరిగణించలేమంటూ ట్రయల్ కోర్టు ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. అయితే హైకోర్టు తీర్పును బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్ సోమవారం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఈ కేసును సుప్రీంకోర్టు కూడా ఇప్పుడు కొట్టివేసింది. అంతేకాదు, కోర్టును రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని పిటిషనర్ అయిన బీజేపీ నేతపై సుప్రీంకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. రాజకీయ నేతలు మరీ సున్నితత్వంతో ఉంటే బావుండేదని ఈ సందర్భంగా సీజేఐ వ్యాఖ్యానించారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరం..

ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీవీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్– బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

## మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికితను అభినందించిన సీఎం రేవంత్

ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

## వాస్తవాలు చెబితే.. తప్పు పట్టిన బీఆర్ఎస్

పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు ఎటువైపు.. మంత్రి పొన్నం ప్రశ్నల వర్షం

ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు.సీఎం రేవంత్‌రెడ్డితో సహ మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు పొన్నం ప్రభాకర్.

# చైనా పర్యటనలో ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక గౌరవం



బీజింగ్: చైనా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అపూర్వ స్వాగతం లభించింది. శాంఘై సహకార సంస్థ (%ాజూ%) సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో మోడీ ఒక వేదికపై నిలబడి చారిత్రాత్మక క్షణాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ భారత్–చైనా సంబంధాలు శాంతి, స్థిరత్వానికి దోహదం చేయాలని, పరస్పర సహకారం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. %ాజూ% వేదికపై మోడీ చేసిన ప్రసంగం అంతర్జాతీయ వర్గాల్లో ప్రాధాన్యత పొందింది. నూతన ఆర్థిక విధానాలు, వాణిజ్య ఒప్పందాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చలు జరిగాయి. భారత్–చైనా–రష్యా దేశాలు ప్రపంచ స్థాయి ఆర్థిక వృద్ధికి కీలకమని మోడీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఏకతాటిపై కదలాలని, వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సదస్సు అనంతరం మోడీ–జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగగా, సరిహద్దు సమస్యలు, వాణిజ్య అంశాలు చర్చించబడ్డాయి. భారత్–చైనా సంబంధాలు సానుకూల దిశగా సాగాలని ఇరువురు నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న పేదలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న పేదలకు ప్రభుత్వం భరోసానివ్వాలి

### సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8ఆగస్టు సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్న పేదలకు మీరు ఇండ్లలో ఉండలేరు అని నోటీసు ఇవ్వడం సరికాదు అని సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా జోగిపేట ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడారు గత ఐదు సంవత్సరాల క్రితం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని దాదాపు 200 మంది పేద కుటుంబాలకు నాటి నుంచి నేటి వరకు పేదలు ఆ ఇండ్లలోనే నివసిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు కానీ అధికారులు మీరు ఇండ్లలో నివసిస్తలేరు కిరాయికి ఇస్తున్నారు అని అధికారం నోటీసు ఇవ్వడంతో ఆ ఇన్ని లో ఉన్నవారు తీవ్ర ఆందోళన గురైనారు ఆ ఇందులో నివసించే ప్రజలు పేద ప్రజలు కూలి పనులు చేసుకుంటూ కూరగాయలు అమ్ముకుంటూ ఇతర చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వారు బయటకు వెళ్లిన సందర్భంలో అధికారులు వెళ్లి మీ ఇండ్లకు తాళాలు ఉన్నాయి మీరు ఉంట లేరు అని చెప్పి నోటీసు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు మేము ఇళ్ళల్లో లేని సమయంలో అధికారుల వచ్చి నోటీసులు ఇవ్వడం జరిగిందని పేదలు తీవ్ర ఆందోళన గురయ్యారు పేద ప్రజలను కాపాడాల్సిన అధికారులే ఇలా ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజలకు అధికారులు భరోసా ఇవ్వాలని అన్నారు పేదలంటే చులకనగా చూడకూడదని తక్షణమే పేదలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని లేనిచో పేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న ప్రజలు తదితరులుపాల్గొన్నారు

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ తుది ఓటరు జాబితా 10న విడుదల

### జడ్పీ సిఇ ఓ జానకి రెడ్డి ఆర్ ఓ పద్మజ రాణి

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8సెప్టెంబర్ జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న విడుదల చేయనున్నట్లు జడ్పీ సీఈఓ జానకి రెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి.ఆర్.ఓ పద్మజ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జడ్పీ సీఈఓ జానకి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10 వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో కూడా పార్టీ ప్రతినిధులను సూచించినట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. దేవిడ్ ,సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# శంకరయ్య ఫర్టిలైజర్ ని ఆకస్మిక తనిఖీ ఏ డి ఏ సత్యనారాయణ





సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ కేంద్రంలోని మర్వేల్లి గ్రామం లో శంకరయ్య ఫర్టిలైజర్ ని ఏ డి ఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఫర్టిలైజర్ మరియు పెస్టిసైడ్ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. రైతులకు అమ్మిన పురుగు మందుల బిల్స్, రికార్డ్స్ లను అన్నితనిఖీ చేయడం, అన్ని రికార్డ్స్ మంచిగా ఉన్నాయని తెలియజేశాడు. ఇలానే తరువాత కూడ మెయింటన్ చేయండి, రైతులకు డీలర్లకు ఎలాంటి సంఘటన జరగకుండా సలహాలు సూచనలు ఏడిఏ సత్యనారాయణ పండుకు తెలియజేశారు. తనిఖీలో పాల్గొన్న ఏ ఎం ఒ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఓ మహేష్, డీలర్ పాండుపాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం




సూర్యాపేట, సెప్టెంబర్ 8:జిల్లాలో ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష చేపట్టారు. పెండింగ్ ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన సూచించారు.ఈ రోజు జరిగిన ప్రజావాణిలో భూములకు సంబంధించిన 26 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 10, వైద్య ఆరోగ్య శాఖకు 4, మున్సిపల్ కమిషనర్లకు 3, ఇతర శాఖలకు 20 ఫిర్యాదులు వచ్చాయని, మొత్తం 63 ఫిర్యాదులు నమోదు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించామని, ఒక్కో ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి ఆలస్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్పష్టం చేస్తూ చెప్పారు"ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదూ ప్రజల సమస్యలకే ప్రతిబింబం. వాటిని ఆలస్యం చేయకుండా శ్రద్ధగా పరిశీలించి తక్షణం పరిష్కరించడం అధికారుల బాధ్యత" అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, డీఆర్‌డీఓ పీడీ వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ



పద్మ, డిఇఓ అశోక్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిఎస్ఓ మోహన్ బాబు, ఈడీఎస్ఎస్‌సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్‌తో పాటు సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం అందజేత



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 08) సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కేరూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపడుతున్నా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని గౌరవనీయులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు కేరూర్ గ్రామంలో 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రం అందజేశారు15 మంది లబ్ధిదారులకు బిస్మెట్ లెవెల్ బిల్లు ఒక్కరికి 1,00,000/-లక్ష రూపాయల చోప్పున బిల్లు అందాజేశారు. ఈ కార్యక్రమంలో కేరూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు క్రిష్ణ గౌడ్, పెద్దపట్ల కార్తిక్ గౌడ్,నవీన్ గౌడ్ ,వీరన్న,జెన్నయ్య, పాపయ్య ,మల్లేశం,రాములు, కుమార్, యాదయ్య , ఆంజనేయులు ,చెన్న,కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# జడ్పీటిసి, ఎంపీటిసి ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా సెప్టెంబర్ 10న తుది జాబితా విడుదల కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్






సూర్యాపేట, సెప్టెంబర్ 8:రానున్న జడ్పీటిసి, ఎంపీటిసి ఎన్నికల దృష్ట్యా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్లో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6న జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రచురించామని తెలిపారు.జిల్లాలో 23 జిల్లా పరిషత్ నియోజకవర్గాలు, 235 మండల పరిషత్ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని, 1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. సెప్టెంబర్ 8న జిల్లా, మండల స్థాయిల్లో పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, సాయంత్రం లోపు అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఎంపీడీఓలకు తెలియజేయాలని సూచించారు. సెప్టెంబర్ 9న అభ్యంతరాలు, సూచనలు పరిష్కరించి, సెప్టెంబర్ 10న తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని ఆయన చెప్పారు.బీఎల్ఓలు క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మాత్రమే ఓటర్ల బదిలీ, తొలగింపు జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల సమ్మతి అవసరమని, ఫారం-7 ద్వారా ఇది పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, డిపిఓ యాదగిరి, జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, డిఎల్పిఓ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి రాజేశ్వరరావు, బీజేపీ నుండి నర్సింహా, హబీద్, సిపిఎం నుండి గోపి, బిఆర్ఎస్ నాయకులు బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, సిపిఐ నుండి వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, వైఎస్సార్సీపీ నుండి రమేష్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి డేవిడ్ కుమార్, సైదులు, ప్రజావాణి నుండి చంద్రశేఖర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి





సందేశం టైమ్స్ :సెప్టెంబర్ 8సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన అధ్యాపకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తారా కళాశాలలో ఈ సంవత్సరము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన డాక్టర్ సదయకుమార్ను, జాతీయస్థాయిలో ఇస్ట్రీ ఫౌండేషన్, నీతి అయోగ్, ఐ ఏ ఆర్ డి ఓ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ జాతీయ అవార్డు కుగాను డాక్టర్ ఎస్ విజయను మరియు సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ అవార్డును పొందినందుకు డాక్టర్ మహంతయ్య గార్లకు ఎన్ఎస్ఎస్ విభాగాలు, స్టాఫ్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలిపినారు.ఉపాధ్యాయుడు నిరంతర అన్వేషి, మార్గదర్శకుడు, భవిష్యత్తు దేశ నిర్మాణ సూచి, సరియైన సమాజ నిర్మాణము ఉపాధ్యాయుడి ద్వారానే సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. అందుకే జవహర్లాల్ నెహ్రూ దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య నిర్మాణము జరుగుతుందని తెలిపినారు. ఉపాధ్యాయుడు భగవంతుని స్వరూపమని, ఉపాధ్యాయుడి సత్ప్రవర్తన ద్వారానే విద్యార్థులు సత్పరులుగా మారతారని, నవ సమాజ నిర్మాణము ఉ పాధ్యాయుడి ద్వారానే సాధ్యమవుతుందని తెలిపినారు. ఉ పాధ్యాయుడు లేని సమాజాన్ని ఊహించలేమని, ఉపాధ్యాయుడు భవిష్యత్తు నిర్మాత అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ ,డాక్టర్ వాణి ,డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతీ దేవి, డాక్టర్ మిథున్ రాథో ఇతర అధ్యాపక బృందము తదితరులుపాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల మాక్ పోలింగ్‌లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 8సెప్టెంబర్ఈరోజు ఢిల్లీ పార్లమెంట్ ఆవరణంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకోసం ప్రత్యేకంగా నిర్వహించిన మాక్ పోలింగ్ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఇతర ఎంపీ రాజసభ సభ్యులుపాల్గొన్నారు.

# వట్ పల్లి మండల అధ్యక్షులు రమేష్ జోషి జన్మదిన వేడుకలు



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 08)వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదిరాబాద్ మాజీ సర్పంచ్ ప్రతాప్ రమేష్ జోషి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కేక్ కట్ చేసి మండల అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ జన్మదిన వేడుకల్లో వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రమేష్ జోషి పుట్టిన రోజు శు భాకాంక్షలుతెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# సూర్యాపేట SP నరసింహం - నేరాలపై కఠిన చర్యలు, సేవా కార్యక్రమాలతో ప్రజల విశ్వాసం గెలుచుకున్న అధికారి

**డ్రగ్స్‌పై ఆపరేషన్లు**

యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిన నరసింహం, అనేక డ్రగ్స్ కేసులను ఛేదించి ముఠాలను పట్టుకున్నారు. ఈ చర్యలతో జిల్లా వ్యాప్తంగా ఆయనకు ప్రశంసలు లభించాయి.

**లంచాలపై జీరో టాలరెన్స్**

అధికారులు లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసిన ఆయన, అవినీతిని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటూ పట్టుబడటంతో, జిల్లాలో అవినీతి నిరోధక చర్యలు బలంగా కొనసాగుతున్నాయి.

క్రమశిక్షణకు ప్రాధాన్యం

పోలీస్ సిబ్బందిని ఎల్లప్పుడూ క్రమశిక్షణతో, ప్రజాసేవా భావంతో పనిచేయాలని ఆయన పునరుద్ఘాటిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగే గణేష్ నిమజ్జనం వంటి భారీ ఈవెంట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించి, జిల్లా ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారు.

**ప్రజలతో అనుబంధం**

ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించి, తక్షణ చర్యలు తీసుకోవడం ఆయన ప్రత్యేకత. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడంతో ఆయనపై విశ్వాసం మరింత పెరిగింది.

డ్రగ్స్, క్రిప్టో కరెన్సీ మోసాలపై గట్టి పట్టు

డ్రగ్స్ ముఠాలను మాత్రమే కాకుండా, ఇటీవల పెరుగుతున్న క్రిప్టో కరెన్సీ మోసాలను కూడా పసిగట్టి, మోసగాళ్లను పట్టుకుని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

**ఆకతాయిలపై కఠిన చర్యలు**

ప్రజా ప్రదేశాల్లో గందరగోళం సృష్టించే ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటూ, సూర్యాపేటలో శాంతి భద్రతలు కాపాడుతున్నారు. రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు.

**ఆడవారిపై నేరాల కేసుల్లో వేగవంతమైన న్యాయం**

మహిళలపై లైంగిక దాడుల కేసుల్లో వెంటనే స్పందించి, నిందితులను అరెస్ట్ చేసి, కేసులను వేగంగా దర్యాప్తు జరపడం ద్వారా బాధితులకు న్యాయం చేశారు. "మహిళల భద్రత మా ప్రాధాన్యం" అన్న నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో విశ్వాసం పెంచారు.

**సేవా కార్యక్రమాలు**

రక్తదాన శిబిరాలు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రచారాలు, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పేదలకు సహాయం వంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువ అవుతున్నారు. పోలీస్ శాఖపై ప్రజలలో విశ్వాసం పెంచేందుకు ఆయన కృషి ప్రత్యేకంగా నిలిచింది.

మొత్తం గా, సూర్యాపేట నరసింహం నేర నియంత్రణలో కఠిన వైఖరి, అవినీతి వ్యతిరేక పోరాటం, మహిళల రక్షణలో కర్తవ్యనిబద్ధత, డ్రగ్స్ మోసాలపై దృఢ సంకల్పం, సేవా కార్యక్రమాల్లో ముందడుగు ద్వారా జిల్లా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.

జిల్లా ప్రజలు మాత్రమే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా ఆయన పేరు "క్రమశిక్షణ, సేవ, న్యాయం" కు ప్రతీకగా మారింది

# బతుకు బరువు.. ఉపాధి కరువు.. నేతన్నకు ఆర్థిక కష్టాలు



సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :చేనేత రంగానికి చేయూత కరువైంది. నేతన్నకు రోజువారీ జీవనం కష్టంగా మారింది. సరిపడా పనిలేక, భవిష్యత్తులో ఉంటుందో లేదో తెలియక అనారోగ్య సమస్యలు, అప్పులతో కార్మికులు అష్టకష్టాలు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేనేత వస్త్రాల తయారీ ఆదుకోకపోవడంతో పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొన్ని ఉత్పత్తులకు జీఎస్టీని మినహాయిస్తోందని, చేనేత వస్త్రాలకు కూడా ఆ అవకాశం కల్పించాలని నేతన్నలు కోరుతున్నారు. మచిలీపట్నం: వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చేనేత రంగాన్ని పక్కన పెట్టింది. 2018 నుంచి బకాయిలను నిలిపివేసింది. కొన్ని చేనేత కార్మిక కుటుంబాలకే ఏడాదికి రూ.24 వేల చొప్పున ఇచ్చింది. కానీ, రోజువారీ పని కల్పించకపోవడంతో నేతన్నలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లాలో 39 చేనేత సహకార సంఘాలు ఉండగా, పెడన పరిసర ప్రాంతాల్లోనే 23 ఉన్నాయి. ఈ 33 సంఘాలకు, రూ.10 కోట్లకు పైగా బకాయిలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. ఆరేళ్లుగా చేనేత వస్త్రాలకు రిబేటు ఇవ్వకుండా నిలిపివేయడంతో ఈ సంఘాలన్నీ ఆర్థికపరమైన చిక్కుల్లో పడ్డాయి.

పెరగని మజూరీ ధరలు

ఆరేళ్లుగా చేనేత వస్త్రాల మజూరీ ధరలు పెరగలేదని కార్మికులు చెబుతున్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని ఈ ధరలను పెంచాలని కార్మికులు కోరుతున్నారు. రూ.1,000 ధర పలికే చీరను నేస్తే కార్మికులకు కూలీగా కేవలం రూ.300 మిగులుతోంది. ఇందులో జీఎస్టీ రూ.120 వసూలు చేస్తుండటంతో భారం పడుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలు ఎప్పుడో..వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు. అప్పట్లో ఆ పార్టీకి చెందిన రాజకీయ నిరుద్యోగులకు నామినేటెడ్ పద్ధతిలో ప్రతి ఆరునెలల కోసారి సంఘాల్లో త్రీమెన్ కమిటీల పేరుతో ఉపాధి కల్పించారు.

# లా, బీఈడీ, బీపీఈడీ అడ్మిషన్లకు షెడ్యూలు



అమరావతి,సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :న్యాయ, బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి షెడ్యూలు విడుదల చేసింది. న్యాయ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ ప్రచురిస్తామని 8 నుంచి 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. 12 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లకు గడువు ఉంటుందని, 17న సీట్ల కేటాయింపు జరుగుతుందని వివరించింది. బీఈడీ కోర్సుల్లో అడ్మిషన్లకు 9 నుంచి 12 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 13 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చని, 16న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుందని, 18న సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొంది. ఇక బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు 10 నుంచి 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 14 నుంచి 16 వరకు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని, 17న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుందని, 19న సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపింది.

# ఫీజు దాహం.. చదువు దూరం..



చిలకలూరిపేట సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ధనదాహంతో ముగ్గురు విద్యార్థినులు చదువుకు దూరమయ్యారు. రూ.లక్ష కడితేనే ధ్రువపత్రాలు ఇస్తామని చెప్పడంతో మరో పాఠశాలలోనైనా చదివించుకునే వీలులేకుండా పోయింది. ఇప్పటికే పీకల్లోతు కుటుంబ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తల్లి ఇప్పుడు తన పిల్లల చదువులు ఎలాగని ఆవేదనకు గురవుతోంది. చిలకలూరిపేట పట్టణం దాసరి కాలనీకి చెందిన మధులతకు కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోరంట్ల నరేంద్రకుమార్‌తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సింధూరి, సాక్షిత, చైత్ర అనే ముగ్గురు కుమార్తెలున్నారు. వీరిని నందిగామలోని సిద్ధార్థ హైస్కూలులో చేర్పించారు. 2023 విద్యాసంవత్సరంలో పెద్ద కుమార్తె సింధూరి 7వ తరగతి, రెండోకుమార్తె సాక్షిత 4వ తరగతి, చైత్ర 2వ తరగతిలో చేరారు. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో 2023 డిసెంబర్లో మధులత తన ముగ్గురు కుమార్తెలతో చిలకలూరిపేటలోని పుట్టింటికి చేరడంతో పిల్లల చదువు మధ్యలోనే నిలిచిపోయింది. 2024 విద్యా సంవత్సరంలో మొత్తం పిల్లలు డ్రాపౌట్‌గానే మిగిలారు. కూలి పనులు చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్న మధులత ఈ ఏడాదైనా తన పిల్లల్ని చదివించాలని స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో సంప్రదించారు. పిల్లల పేర్లు గతంలో చదివిన పాఠశాలలో ఆన్‌లైన్‌లో నమోదై ఉన్నాయని, అక్కడ తొలగిస్తేనే ఇక్కడ చేర్చుకునేందుకు వీలుంటుందని చెప్పారు. దీనికోసం తల్లి నందిగామలోని పాఠశాలకు వెళ్లగా రూ.లక్ష చెల్లిస్తేనే తొలగిస్తామని యాజమాన్యం చెప్పింది. కుటుంబ, ఆర్థిక పరిస్థితులను వివరించి బతిమాలినా కనికరించలేదు. విద్యాశాఖాధికార్లను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయంలో అధికారులు కలుగజేసుకుని తన బిడ్డలకు చదువును ప్రసాదించాలని తల్లి వేడుకుంటోంది.

# ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలి




రాజాంసెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని కార్మిక సం ఘాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సీహెచ్ రామూర్తి నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకొండ రోడ్డులోని అంబేడ్కర్ కూడలి వద్ద నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సరుకులు దిగుమతిపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించ డంతో భారతీయ ఉత్పత్తుపై తీవ్ర ప్రభావం పడింద న్నారు. పలువురు కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

%భారతీయ సరుకుల దిగుమతిపై సుంకాన్ని నిర్ణయాన్ని అమెరికా వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీనివాస థియే టర్ రోడ్డులో నిరసన చేపట్టారు.

# స్వల్ప పెనాల్టీతో గట్టెక్కారు!



సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :ఎన్ఎల్ఎస్ పరిధిలోని ఐదు పొగాకు వేలం కేంద్రాల్లో 2024%-%25 పంట కాలానికి సంబంధించి పొగాకు బోర్డు అనుమతి మేరకు రైతులు పండించిన పొగాకు అమ్మకాలు దాదాపు 95 శాతం వరకు పూర్తయ్యాయి. అయితే రైతులు అదనంగా పండించిన సుమారు 20 మిలియన్ కిలోలకు పైగా ఉన్న పొగాకుపై స్వల్ప అపరాధ రుసుము విధించి తమ పొగాకును ఆయా వేలం కేంద్రాల ద్వారా అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ నుంచి గెజిట్ పబ్లికేషన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంపై రైతు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల తొమ్మిదో తేదీ మంగళవారం నుంచి అమ్మకాలు ప్రారంభం కానున్నాయి.జంగారెడ్డిగూడెం,¯ కరోనా కారణంగా పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో గతే డాది ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ చొరవ తో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ సహకారంతో రైతులు అదనంగా పండించిన పొగాకుపై అపరాధ రుసుం లేకుండా తమ పొగాకును బోర్డు ద్వారా అమ్ముకున్నారు. అదనంగా పండించిన సుమారు ఆరు మిలియన్ కిలోల పొగా కుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుం డా అమ్ముకోవడం వల్ల ఎన్ఎల్ఎస్ పరిధిలో ఉన్న దేవరపల్లి,గోపాలపురం, కొయ్యల గూ డెం, జంగారెడ్డిగూడెంలో రెండు వేలం కేంద్రాల పరిధిలో ఉన్న రైతులు సుమారు రూ.10 నుంచి 20 కోట్ల వరకు లాభ పడ్డా రు. ఈ సంవత్సరం పంట దిగుబడి బాగా రావడంతో 20 మిలియన్ కిలోలకు పైగా పొగాకు అదనంగా పండింది. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా కేంద్ర ప్రభు త్వం సహకరిస్తే బావుంటుందని రైతులు ఎంపీను కోరారు. దీంతో ఎంపీ మహేశ్ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రితో పలుసార్లు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో స్వల్ప అపరాధ రుసుముతో రైతులకు ఊరట కలిగించారు. గతంలో అదనంగా పండించిన పొగాకుకు రైతుల నుంచి నూటికి ఇరవై ఐదు శాతం అపరాధ రుసుము వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయని రైతు సంఘ నాయకుడు పొన్నగంటి అనిల్ తెలిపారుస్వల్ప పెనాల్టీతో గట్టెక్కారు!ఎన్ఎల్ఎస్ పరిధిలోని ఐదు పొగాకు వేలం కేంద్రాల్లో 2024%-%25 పంట కాలానికి సంబంధించి పొగాకు బోర్డు అనుమతి మేరకు రైతులు పండించిన పొగాకు అమ్మకాలు దాదాపు 95 శాతం వరకు పూర్తయ్యాయి. అయితే రైతులు అదనంగా పండించిన సుమారు 20 మిలియన్ కిలోలకు పైగా ఉన్న పొగాకుపై స్వల్ప అపరాధ రుసుము విధించి తమ పొగాకును ఆయా వేలం కేంద్రాల ద్వారా అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ నుంచి గెజిట్ పబ్లికేషన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంపై రైతు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు అప్‌డేట్.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



## విజయవాడ 'మెట్రో' ప్రీబిడ్ మీటింగ్‌లో కాంట్రాక్టర్ల అభిప్రాయం
## గంపగుత్తగా కాకుండా పనులను విభజించాలని సూచన
## జాయింట్ వెంచర్ పనిచేయటానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
## మెట్రో రైల్ ప్రాజెక్టుకు కాంట్రాక్టు సంస్థల నుంచి స్పందన
## బోర్డు మీటింగ్‌లో చర్చించాలని భావిస్తున్న ఏపీఎంఆర్‌సీ
## టెండర్ల ప్రక్రియ అక్టోబరు 14వ తేదీకి వాయిదా

సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు టెండర్లు స్ప్లిట్ చేయండి.. జాయింట్ వెంచర్లకు అవకాశం కల్పించండి' అంటూ తాజాగా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) నిర్వహించిన ప్రీబిడ్ మీటింగ్‌లో కాంట్రాక్ట్ సంస్థల నుంచి అభిప్రాయాలు వచ్చాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని రెండు, మూడు రోజుల్లో ఏపీఎంఆర్‌సీ బోర్డు సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశంలో కాంట్రాక్టు సంస్థల సూచనలపై చర్చించాలని భావిస్తోంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టు సంస్థల అభిప్రాయాన్ని తెలియపరచనుంది. ప్రీబిడ్ మీటింగుకు కాంట్రాక్టు సంస్థల నుంచి విశేష స్పందన రావడం, కీలకమైన అంశాలపై వారు చర్చ పెట్టడంతో టెండర్లను అక్టోబరు 14వ తేదీ వాటికి వాయిదా వేసింది.బుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అనుమతుల కోసం ఎదురుచూపులు

విజయవాడలో మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు జంక్షన్ వరకు 65 కిలోమీటర్ల నాలుగు వరసల ఫ్లైఓవర్ మంజూరైంది మెట్రో కారిడార్ కారణంగా నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు 45 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను నిర్మించాలన్న ప్రతిపాదన ఏపీఎంఆర్‌సీ నుంచి వచ్చింది. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.1800 కోట్ల వ్యయం అవుతుందని ఇప్పటికే డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపారు. దీనికి సంబంధించి కూడా ఇంకా అనుమతులు రాలేదు. ప్రాజెక్టులో -జాప్యం జరగకుండా ఉండేందుకు ఏపీఎంఆర్సీ అన్ని ప్రయత్నాలను చేసింది. మెట్రో రైల్ అనుమతులతో పాటు, డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు కూడా అనుమతులు ఒకేసారి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు కారిడార్ల నిర్మాణ పనులకు ఇటీవల టెండర్లు పిలిచారు. ఈ నెల 18న టెండర్లు తెరవాల్సి ఉంది. అయితే ఇటీవల ఏపీఎంఆర్‌సీ అధికారులు కాంట్రాక్టు సంస్థలతో ప్రీబిడ్ మీటింగ్ నిర్వహించారు. ప్రీ బిడ్ మీటింగ్‌కు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు హాజరయ్యారు కాంట్రాక్టర్ల నుంచి ప్రధానంగా రెండు సూచనలు. వచ్చాయి. రూ.4,150 కోట్ల విలువతో గుత్తగా టెండర్లు ఎందుకు పిలవాల్సి వచ్చిందని పలు కాంట్రాక్టు సంస్థలు అడిగినట్టు తెలిసింది.గుత్తగా కాకుండా పనులను స్ప్లిట్ వేయాలన్న ప్రతిపాదనలు పలు కాంట్రాక్టు సంస్థల నుంచి వచ్చాయి. దేశంలో పలు మెట్రో కారిడార్ పనులలో రూ.300 కోట్లు ఆపైన కూడా స్ప్లిట్ చేసి నిర్మాణ పనులకు టెండర్లు పిలిచారన్న విషయాన్ని ప్రస్తావించినట్టు తెలిసింది. దీనిపై ఏపీఎంఆర్‌సీ ఎండీ రామకృష్ణారెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం. దేశంలో పలు చోట్ల స్ప్లిట్ చేసి టెండర్లు పిలిచిన మాట వాస్తవమేనని, అలా చేయటం వల్ల నిర్మాణ పనులలో విపరీతమైన జాప్యం జరుగుతున్న ఉదంతాలను ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును తాము ఎట్టి పరిస్థితులలో 2028 నాటికి పూర్తి చెయ్యాలని లక్ష్యంగా నిర్దేశించుకొన్నట్లు తెలిపారు. ప్రీబిడ్ మీటింగ్‌లో పాల్గొన్న మరికొన్ని సంస్థలు సింగిల్ కాకుండా జాయింట్ వెంచర్ (భాగస్వామ్య కాంట్రాక్టు సంస్థలు)కు కూడా అవకాశం కల్పించాలని కోరాయి. రెండు, మూడు సంస్థలు కలిసి ప్రాజెక్టు పనులలో పాలు పంచుకునేందుకు భాగస్వామ్యం కల్పించాలని ప్రతిపాదించాయి.ప్రీబిడ్ మీటింగ్‌లో కాంట్రాక్టు సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొనటం ఒక ఎత్తు అయితే.. వాటి నుంచి వచ్చిన సూచనలు కూడా యూనిఫామ్‌గా ఉండటంతో వీటిపై బోర్డు మీటింగ్‌లో చర్చించాలని నిర్ణయించారు. బోర్డు మీటింగ్‌లో ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లనున్నారు. దీని కోసం కొంత సమయం పడుతుంది కాబట్టి ఈ నెల 10 నుంచి అక్టోబరు 14వతేదీ వరకు టెండర్ల గడువును పొడిగించారు.విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతులు రాలేదు. అధికారిక అనుమతుల కోసం ప్రతిపాదన వెళ్లింది. ఈ ప్రతిపాదన మేరకు ఇటీవల ట్రాఫిక్ స్టడీ నిర్వహించారు. మెట్రో ప్రాజెక్టు పనులలో జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతోనే ముందుగా ఏపీఎంఆర్‌సీ టెండర్లు పిలిచింది. టెండర్లు ఖరారు చేయాలన్నా కేంద్ర ప్రభుత్వ అనుమతులు కావాల్సి ఉంది. ఇటు ప్రీబిడ్ మీటింగ్‌లో కాంట్రాక్టర్ల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, కాటు కేంద్రం నుంచి అనుమతులు ఇంకా రాకపోవటాన్ని దృష్టిలో పెట్టుకుని టెండర్ల గడువును మరికొంత కాలం వాయిదా వేశారు.

# మా ఫోన్లు.. మా ఇష్టం




విజయవాడ)సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : రాష్ట్రంలోని వివిధ ప్రముఖ ఆలయాలకు వెళ్లినప్పుడు నిబంధనలను కచ్చితంగా పాటించే భక్తుల్లో కొందరు ఇంద్రకీలాద్రి విషయానికి వచ్చే సరికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల విషయంలో నిత్యం ఏదో ఒక చోట వివాదం జరుగుతూనే ఉంది. దుర్గమ్మ దర్శనానికి వెళ్లే అన్ని మార్గాల్లోనూ అధికారులు నిబంధనలకు సంబందించిన బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ పలువురు భక్తులు వాటిని పాటించడానికి ససేమిరా అంటున్నారు.శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయానికి కొన్ని నెలల క్రితం భక్తురాలు దర్శనానికి వచ్చి అమ్మవారికి ఇచ్చే హారతుల దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించింది. అక్కడితో ఆగకుండా వీడియోను ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్టు చేసింది. ఈ వీడియో మొత్తం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పెద్ద దుమారమే రేగింది. దీంతో ఆలయ అకాధికారులు సెల్‌ఫోన్ వినియోగంపై నిషేధం విధించారు. అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులు సెల్ ఫోన్‌ను తీసుకురావడం నిషేధమని బోర్డులు ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్డులో ఉన్న క్యూలు, వీఐపీ క్యూలతోపాటు కనకదుర్గ నగర్‌లోని మహామండపంలో ఉన్న క్యూల వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సెల్‌ఫోన్‌లను వెంటబెట్టుకుని భక్తులు దర్శనానికి వెళ్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ముద్దనూరు సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) ::సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ జిల్లా వైద్యాధికారిణి గీత ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని కోడిగాండ్లపల్లెలో లార్వా, ఫీవర్స్ సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత ఆకస్మిక తనిఖీ చేసి గ్రామంలో పర్యటించారు. ఇళ్ల వద్ద పారిశుధ్య లోపం లేకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలు వందశాతం ఉండేలా చర్యలు చేపట్టడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆరోగ్య సిబ్బందికి సూచించారు.ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్‌సీహెచ్(తల్లి, బిడ్డ) ప్రొగ్రాంను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా గర్భిణుల నమోదు, కాన్పులు, వ్యాధినిరోధక టీకాలు తదితర వాటి పై ఆరాతీశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ అధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ కరీష్మా, కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్‌యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాతావరణంలో అనిశ్చితి



విశాఖపట్నంసెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఆవరించిన ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగింది. కోస్తాలో అనేకచోట్ల ఎండ తీవ్రంగా ఉంది. కావలిలో 38.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు కోస్తాలో పలుచోట్ల వాతావరణ అనిశ్చితితో ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. చేబ్రోలులో 7.4, గూడవల్లిలో 5.8, ఎస్.రాయవరంలో 4.8, పార్వతీపురంలో 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# చదువుతోనే వికాసం



మెళియాపుట్టి,సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : ప్రతి ఒక్కరికీ చదువు అవసరం. మనిషి ప్రగతికి, వికాసానికి చదువు ఎంతో తోడ్పడుతుంది. సామాజిక పరిస్థితులతోపాటు జీవనస్థితిగతులను మెరుగుపరిచి ఉన్నతస్థాయిలో నిలుపుతుంది. కానీ, కుటుంబం, ఇతర ఆర్థిక పరిస్థితుల కారణంగా చాలామంది బాల్యం నుంచే విద్యకు దూరమవుతున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో కూడా కనీసం సంతకం రానివారు చాలామంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. వంద శాతం అక్షరాస్యత సాధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ప్రణాళికలు అమలు చేస్తున్నా ఆశించినస్థాయిలో ఫలితాలు కనిపించడం లేదు. అధికంగా గిరిజన గ్రామాల్లో ఇంకా నిరక్షరాస్యులు అధికంగా కనిపిస్తున్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా జిల్లాలో పరిస్థితిపై కథనం.2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో అక్షరాస్యత 61.94 శాతంగా ఉండేది. అక్షరాస్యతపరంగా ఉమ్మడి రాష్ట్రంలో జిల్లా 10వ స్థానంలో నిలిచింది.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో దారుణం..
# ఫ్యాకల్టీని కత్తితో పొడిచి..

ఏలూరుసెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : నూజివీడు ట్రిపుల్ ఐటీలో దారుణం చోటుచేసుకుంది. ఎగ్జామ్ హాల్లోకి అనుమతించలేదని ఆగ్రహించిన ఒక విద్యార్థి అధ్యాపకుడిపై దాడికి దిగాడు. వివరాల్లోకి వెళ్తే.. ఎంటెక్ విద్యార్థి వినయ్ పరీక్ష రాయడానికి హాజరయ్యాడు. అయితే, అధ్యాపకుడు గోపాల్‌రాజు విద్యార్థి వినయ్‌ను ఎగ్జామ్ హాల్లోకి అనుమతించలేదు. దీనిపై ఆగ్రహించిన వినయ్, ఫ్యాకల్టీ సభ్యుడు గోపాల్‌రాజుపై దాడి చేశాడు.గోపాల్‌రాజును కత్తితో విచక్షణారహితంగా పొడిచాడు. ఆ తర్వాత వెంటనే హాస్టల్‌లోకి పారిపోయాడు. వెంటనే అప్రమత్తమై




విద్యార్థులు గాయపడిన అధ్యాపకుడిని హుటాహుటినా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనతో క్యాంపస్‌లో ఆందోళన వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. దాడి చేసిన విద్యార్థిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# సామాన్యులకు రిలీఫ్ కలిగించే కొత్త ఆలోచనలు




**10 శాతం తగ్గుతుండటంతో ప్రజల్లో హర్షాతిరేకాలు**

**బైక్‌పై రూ.60వేలు, కార్లపై రూ.1.50లక్షల వరకు తగ్గే అవకాశం**

**రెండు వారాలు కొనుగోలు వాయిదా వేసుకుంటున్న జనం**

**వ్యవసాయ ట్రాక్టర్లు, టైర్లు, పురుగు మందుల ధరలూ తగ్గింపు**

**కేంద్రం జీఎస్టీ కొత్త టారిఫ్ ప్రకటనతో గణనీయ మార్పులు**

**ఓరుగల్లులో భారీగా తగ్గిన కొనుగోళ్లు**

**ఈ నెల 22 నుంచి అమల్లోకి కొత్త జీఎస్టీ టారిఫ్**

సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :వరంగల్: కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో ఓరుగల్లు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. ప్రధానంగా వాహనాల కొను గోళ్లలో హైదరాబాద్ తర్వాత రెండోస్థానంలో ఉన్న వరంగల్‌లో.. కొత్త బుకింగ్‌లు భారీగా నిలిచిపోయాయి. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనవడనుంది. వీటితోపాటు వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. నిత్యావసర వస్తువులపై కూడా జీఎస్టీ తగ్గుతుండటంతో మధ్యతరగతి ప్రజలు సంతోషపడుతున్నారు. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది ఓరుగల్లు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది.కేంద్ర ప్రభుత్వం వివిధ వస్తువులు, వాహనాలు, నిత్యావసర సరుకులపై జీఎస్టీని భారీగా తగ్గించింది. ఈ మేరకు సెప్టెంబరు 3వ తేదీన కేంద్రప్రభుత్వం ప్రకటన చేసింది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. దీంతో అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న ఓరుగల్లు ప్రజలకు ఊరట కలుగనుంది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. ప్రభుత్వం సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. హైదరాబాద్ తర్వాత వాహనాల విక్రయాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా రెండోస్థానంలో ఉంది. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది.పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థ్యం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీవల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రికల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతీనెల సుమారుగా 5వేలకు పైగా బైకులు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది.అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రికల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. ప్రతీ నెల ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 600 నుంచి వెయ్యి వరకు ఆయా సీజన్లను బట్టి అమ్ముడుపోతున్నాయి. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. ఈ మేరకు జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం తగ్గనుంది. మొత్తానికి జీఎస్టీ తగ్గుదలతో వాహనరంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు.

## పోలీస్ స్టేషన్‌కు నటి సుధ.. తనపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ..



హైదరాబాద్:సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : సినీ నటి రంగ సుధపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. రాధాకృష్ణ అనే వ్యక్తి తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు షేర్ చేస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము కలసి ఉన్న సమయంలో తీసిన కొన్ని ప్రైవేట్ వీడియోలు, ఫొటోలు బయట పెడతానని గతంలోనే రాధాకృష్ణ తనను బెదిరించాడని ఆమె ఫిర్యాదులో తెలిపారు.ప్రస్తుతం కొన్ని ట్విట్టర్ పేజీలతో పాటు రాధాకృష్ణ కూడా అసభ్యకర పోస్టులు చేస్తున్నాడని నటి ఫిర్యాదులో తెలిపారు. దీంతో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కాగా, గతంలో రాధాకృష్ణతో రంగ సుధ రిలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

## మంచిరేవులలో 6 వేల ఏళ్ల నాటి ఆనవాళ్లు



హైదరాబాద్ సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : హైదరాబాద్‌లోని మంచిరేవులలో ప్రాచీన రాతియుగం నాటి ఆదిమానవుని ఆనవాళ్లు బయటపడ్డాయి. పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో జరిపిన అన్వేషణలో ఈ ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ ఆనవాళ్లు సుమారు 6 వేల ఏళ్ల క్రితం నాటివని శివనాగిరెడ్డి తెలిపారు. మూసీ నది సమీపంలో ఉన్న వీరభద్రాలయ ప్రాంగణంలోని రాతి పరుపుపై రాతి గొడ్డళ్లకు పదునుపెట్టడానికి ఉపయోగించిన దాదాపు 15 గాడులను (గ్రూవ్స్) పురావస్తు బృందం కనుగొంది. ఈ గాడులు కొత్త రాతి యుగం నాటివని గుర్తించారు. వీటి పొడవు 15 సెంటీమీటర్లు, వెడల్పు 3 సెంటీమీటర్లు, లోతు 2 సెంటీమీటర్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఆనవాళ్లు ఆదిమానవుల జీవన విధానాన్ని సూచిస్తున్నాయని శివనాగిరెడ్డి తెలిపారు.

## చివరి దశకు ఆర్‌ఎఫ్‌సీఎల్ మరమ్మతులు




కోల్‌సిటీ,సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) : రామగుండం ఎరువుల కర్మాగారం మరమ్మతు పనులు చివరి దశకు చేరుకున్నాయి. అమ్మోనియా పైప్‌లైన్ లీకేజీతో ఆగస్టు 14న ప్లాంట్ షట్‌డౌన్ అయింది. హెచ్‌టీఆర్ యంత్రం పాడైన కారణంగా బైపాస్ చేసి ఉత్పత్తి చేయడంతో ఒత్తిడి పెరిగి పైప్‌లైన్ లీకైనట్టు తెలుస్తోంది. నిపుణులు అందుబాటులో లేకపోవడంతో మరమ్మతు పనుల్లో జాప్యం ఏర్పడింది. డెన్మార్క్‌కు చెందిన హల్దర్ టాప్స్ ఇంజనీర్ వచ్చిన తరువాత ఎల్‌అండ్‌టీ సిబ్బందిని మరమ్మతు పనులకు కేటాయించారు. యంత్ర సామగ్రిని హైదరాబాద్‌కు పంపించి మరమ్మతు చేయించి ప్లాంట్‌లో బిగిస్తున్నారు. 11న ప్లాంట్‌లో యూరియా ఉత్పత్తి ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే 14 నుంచి మార్కెట్‌లోకి ఆర్ఎఫ్‌సీఎల్ యూరియా అందుబాటులోకి రానుంది.

## సత్తా చాటిన మహిళలు!

**లాభాల బాటలో నారాయణపేట మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్**

**ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల లాభం**




హైదరాబాద్,సెప్టెంబర్ 8 (సందేశం టైమ్స్) :ఒకప్పుడు ఇంట్లో కూర్చుని కుట్లు, అల్లికలు, చిన్న చిన్న వ్యాపారాలు చేసి కుటుంబాలకి చేదోడు వాదోడుగా నిలిచిన మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. వ్యాపారం ఏదైనా సత్తా చాటుతామని నిరూపిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఓ మహిళా సమాఖ్యకి కేటాయించిన పెట్రోల్ బంక్ ఆరు నెలల్లో రూ.లక్షల్లో లాభాలు ఆర్జించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు సత్తా చాటారు. ఇది నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య సాధించిన అద్భుత విజయం. ఇందిరా మహిళాశక్తి పాలసీలో భాగంగా నారాయణపేట జిల్లా సింగారం క్రాస్‌రోడ్డులో రూ.1.30కోట్లతో పెట్రోల్‌బంక్‌ను ఏర్పాటు చేశారు. దేశంలోనే తొలిసారిగా దీన్ని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్యకు కేటాయించారు. ఈ బంక్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 20 ఏళ్లకు నెలకు రూ.10వేల అద్దె ప్రాతిపదికన మహిళా సమాఖ్య ద్వారా పెట్రోల్ బంక్‌ను నడిపేందుకు బీపీసీఎల్ సంస్థతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఒప్పందం చేసుకుంది. దీని నిర్వహణకు 11మంది మహిళలకు ముందస్తుగా జడ్చర్ల, షాద్‌నగర్‌లోని పెట్రోల్ బంక్‌ల్లో మేనేజర్, సేల్స్‌విమెన్లుగా ప్రభుత్వం శిక్షణ ఇప్పించింది. మొత్తం వ్యయంలో మౌలిక వసతుల కల్పనకు రూ.15లక్షలు ఖర్చు చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పెట్రోల్ బంక్ నిర్వహణను జిల్లా కలెక్టర్ సమీక్షిస్తున్నారు.బంక్‌లో విధులు నిర్వర్తించే 10మంది మహిళలు ఒక్కొక్కరికి రూ.13,200చొప్పున, మహిళా మేనేజర్‌కు రూ.18,000 వంతున వేతనంగా జిల్లా సమాఖ్య చెల్లిస్తోంది. రోజుకు 4 వేల లీటర్ల పెట్రోల్.. 6 వేల లీటర్ల డీజిల్‌ను విక్రయిస్తుండగా.. సిబ్బంది వేతనాలు, ఇతర నిర్వహణ ఖర్చులు పోను గత ఆరు నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించినట్టు పెట్రోల్‌బంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రకళ తెలిపారు. మహిళా సమాఖ్య దీన్ని విజయవంతంగా నిర్వహిస్తుండడంతో.. కొత్త బంకుల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తామని అధికారులు తెలిపారు.




# క్రీడావార్తలు




## ఆసియా కప్ 2025 సిద్ధం.. ఫార్మాట్, టీమ్‌లు, ఫస్ట్ మ్యాచ్ ఎక్కడో తెలుసా

క్రికెట్ ప్రియులకు మళ్లీ గుడ్ న్యూస్ వచ్చింది. 2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్ %ట%20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈసారి ఆసియా కప్‌ను టీ20 వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకుని ప్లాన్ చేశారు. ఎందుకంటే 2025 అక్టోబర్‌లో భారత్, శ్రీలంక సంయుక్తంగా టీ20 వరల్డ్ కప్ నిర్వహించబోతున్నాయి. %దీంతో అన్ని ఆసియా జట్లు తమ బలహీనతల్ని తెలుసుకునే మంచి ఛాన్స్‌గా ఈ టోర్నీని భావిస్తున్నాయి. ఈ సారి టోర్నమెంట్ మళ్లీ %ట%20 ఫార్మాట్‌లో జరగనుంది. అది కూడా 2026లో భారత్, శ్రీలంకల్లో జరిగే %×జజ ౧%20 వరల్డ్ కప్‌కి సన్నాహకంగా. గతంలో 2022లో శ్రీలంక ఆసియా కప్‌ని గెల్చుకుంది. దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో పాకిస్తాన్ జట్టును ఓడించింది. ఈ సారి ఆసియా కప్ మూడు దశల్లో జరుగుతుంది. గ్రూప్ దశ, సూపర్ 4, ఫైనల్. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి. ప్రతి గ్రూప్‌లో నాలుగు జట్లు ఉంటాయి. ఈ దశలో ప్రతి గ్రూప్‌లోని జట్లు




ఒకరినొకరు ఒక్కసారి తలపడతాయి. అంటే గ్రూప్ ఏలో భారత్ %జం% పాకిస్తాన్ భారత్ ఒమన్, భారత్ %జం ఖాజు% ఇలా మ్యాచ్‌లు ఉంటాయి. అదే విధంగా గ్రూప్ బీలో కూడా. ఈ గ్రూప్ దశలో టాప్-2 జట్లు సూపర్ 4కి అర్హత సాధిస్తాయి. అంటే ప్రతి గ్రూప్ నుంచి రెండు జట్లు ముందుకు వెళతాయి. ఇక్కడ భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటే ఫ్యాన్స్‌కి చాలా ఆసక్తి ఉంటుంది. సూపర్ 4లో గ్రూప్ %ూా%, గ్రూప్ %దీ% నుంచి వచ్చిన నాలుగు జట్లు రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఆడతాయి. అంటే ఈ నాలుగు జట్లూ ఒకరినొకరు ఒక్కసారి తలపడతాయి. ఈ దశలో టాప్-2 జట్లు ఫైనల్‌కి చేరుకుంటాయి. ఈ దశలో ప్రతి మ్యాచ్ కీలకం కానుంది. ఎందుకంటే ఒక్క ఓటమి కూడా జట్టు ఫైనల్ రేస్ నుంచి బయటకి వెళ్లేలా చేస్తుంది. సూపర్ 4 దశలో టాప్-2లో నిలిచిన జట్లు సెప్టెంబర్ 28, 2025న దుబాయ్‌లో ఫైనల్ మ్యాచ్ ఆడతాయి. ఈ మ్యాచ్ ఆసియా కప్ ట్రోఫీ కోసం జరిగే అతి పెద్ద ఫైట్ అని చెప్పవచ్చు. 2022లో శ్రీలంక ఇక్కడే పాకిస్తాన్ జట్టును ఓడించి కప్ గెలిచింది. మరి ఈ సారి ఎవరు గెలుస్తారో చూడాలి మరి. ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న రాత్రి 8 గంటలకు మొదలవుతుది. టోర్నమెంట్ దుబాయ్‌లో జరుగుతుంది. ఫైనల్ కూడా ఇక్కడే జరుగుతుంది. ఆసియా కప్ అంటే కేవలం క్రికెట్ మాత్రమే కాదు. ఆసియా దేశాల మధ్య ఒక ఉత్కంఠభరితమైన పోటీ అని చెప్పవచ్చు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి జట్లు సర్‌ప్రైజ్‌లు ఇస్తుంటాయి. ఒమన్, , హాంకాంగ్ లాంటి జట్లు ఈ సారి ఏదైనా అద్భుతం చేస్తాయేమో చూడాలి.

## అర్హత ఉన్నా అవకాశం రాకపోతే.. ఆసియా కప్ ఎంపికపై అయ్యర్ స్పందన..




టీమిండియా తరపున వన్డేల్లో కీలక ఆటగాడిగా మారిన శ్రేయస్ అయ్యర్ ను ఆసియా కప్-2025కు ఎంపిక చేయకపోవడంపై తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. సెలక్షన్ కమిటీ తీరుపై మాజీలు, క్రికెట్ అభిమానులు అసహనం వ్యక్తం చేశారు. అయితే ఈ అంశంపై శ్రేయస్ అయ్యర్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన శ్రేయస్ అయ్యర్ తనను ఆసియా కప్ కోసం పరిగణనలోకి తీసుకోకపోవడంపై స్పందించాడు 'తుది జట్టులో ఉండే అర్హత ఉన్న ఆటగాడిని కనీసం టోర్నీకి కూడా ఎంపిక చేయకపోతే ఎవరికైనా అసహనం కలుగుతుంది. అయినా మన చేతిలో ఏమీ ఉ ండదు. మన పని మనం నిబద్ధతతో చేసుకుంటూ వెళ్లిపోవడమే. ఎవరో చూస్తున్నారని పని చేయకూడదు. అవకాశం లభించినపుడు ఉత్తమ ప్రదర్శన చేయాలి. జట్టును గెలిపించడానికి ప్రయత్నించాలి' అని అయ్యర్ ఆ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం తన కెరీర్‌లో ఓ మధురానుభూతి అని అయ్యర్ చెప్పాడు%ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు (%హ్రాష్ట్రీవఋం ×ఎవతీూంఋ జబజూ% 2025). అనంతరం జరిగిన ఐపీఎల్‌లో కూడా మెరుగ్గా రాణించాడు. అటు బ్యాటర్‌గా, ఇటు కెప్టెన్‌గా రాణించి పంజాబ్ కింగ్స్ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. ఇంత మెరుగైన ప్రదర్శన చేస్తున్న అయ్యర్‌కు టీమిండియా తరఫున అటు టెస్ట్ జట్టులోనూ, ఇటు టీ-20 జట్టులోనూ స్థానం లభించడం లేదు.

## చేతిలో గన్.. ఛేజింగ్.. సరికొత్త అవతారంలో ధోనీ.. టీజర్ అదిరిపోయిందిగా..




టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మరో సరికొత్త అవతారంలో అభిమానులకు కనువిందు చేయబోతున్నాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగిన ధోనీ ఐపీఎల్ మాత్రం ఆడుతున్నాడు. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ధోనీ, ఆడతాడా లేదా అనే సందిగ్ధంలో ఉన్న అభిమానులకు తాజాగా అదిరిపోయే షాకిచ్చాడు. తాజాగా నటుడు మాధవన్ షేర్ చేసిన వీడియోలో ధోనీ అదిరిపోయే యాక్షన్ హీరోగా కనిపించాడు ప్రముఖ దర్శకుడు వాసన్ బాలా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన టీజర్ ది ఛేజ్ ను మాధవన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశాడు. ఆ వీడియోలో ధోనీ అదిరిపోయే యాక్షన్ హీరోలా స్టంట్స్ చేశాడు. కమాండో యూనిఫాంలో, నల్ల కళ్లద్దాలు పెట్టుకుని, చేతిలో గన్ పట్టుకుని బుల్లెట్ల వర్షం కురిపించాడు. మాధవన్, ధోనీ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్స్‌గా కనబడుతున్నారు. 'ఒక మిషన్. ఇద్దరు ధైర్యవంతులు. రెడీగా ఉండండి, ఒక యాక్షన్ ఛేజ్ ప్రారంభం కానుంది' అని ఆ వీడియో చివర్లో పేర్కొన్నారు%ఈ టీజర్ చూసిన అభిమానులు థ్రిల్‌కు గురవుతున్నారు

## యూఎస్ ఓపెన్ టైటిల్ గెల్చుకున్న కార్లోస్ అల్కరాజ్

యూఎస్ ఓపెన్ 2025 మెన్స్ సింగిల్స్ టైటిల్‌ను 22 ఏళ్ల యువ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్ ( గెలుచుకున్నాడు. డిఫెండింగ్ చాంపియన్ జన్నిక్ సిన్నర్‌పై 6-2, 3-6, 6-1, 6-4 స్కోర్‌తో విజయం సాధించి, తన రెండో యూఎస్ ఓపెన్ టైటిల్, మొత్తం ఆరో మేజర్ టైటిల్‌ను సాధించాడు. ఇది ఇది కార్లోస్‌కు మూడు సంవత్సరాల తర్వాత మొదటి హార్డ్-కోర్ట్ మేజర్ విజయమని చెప్పవచ్చు. దీంతో అతను ఇప్పుడు %ూాూ% ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 పొజిషన్‌కు తిరిగి చేరుకున్నాడు. ఇది 2022లో




మొదటి సారిగా అల్కరాజ్ గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలిచిన టోర్నమెంట్ కావడం విశేషం. మళ్లీ అదే %ఖు% ఓపెన్‌లో తన అద్భుత ఆటతో రెండోసారి ఫైనల్లో విజయం సాధించాడు. అతను మాజీ నెం.1 ఆటగాడు అయిన సిన్నర్‌ను 6-4, 7-6(4), 6-2 తేడాతో ఓడించాడు. ఈసారి అల్కరాజ్ ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫైనల్‌కి వచ్చాడు. వింబుల్డన్ టైటిల్ కోల్పోయిన తర్వాత, సిన్సినాటి ఓపెన్ గెలిచి తిరిగి ఫామ్‌లోకి వచ్చిన అల్కరాజ్ అప్పటినుంచి 12 మ్యాచ్‌లు వరుసగా గెలిచాడు. ఇదే సమయంలో 24 ఏళ్ల ఇటాలియన్ ఆటగాడు సిన్నర్ తన 2024 ఫామ్‌ను కొనసాగిస్తూ, ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను రీ డిఫెండ్ చేశాడు. వింబుల్డన్‌లో అల్కరాజ్‌ను ఓడించి తన తొలి గ్రాస్‌కోర్ట్ గ్రాండ్ స్లామ్‌ను గెలిచాడు.

## బీసీసీఐ సంపద రూ. 20 వేల కోట్లు




న్యూఢిల్లీ: ప్రపంచంలోనే ధనిక క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ.. ఆర్థికంగా మరింత పటిష్టమైంది. కేవలం ఐదేళ్లలోనే రూ. 14,627 కోట్ల మేర తన సంపదను పెంచుకొంది. మొత్తంగా బోర్డు బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 20,686 కోట్లకు చేరుకొంది. ఈ నెల 28న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) జరగనుంది. ఈ నేపథ్యంలో గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్ వివరాలు బయటకు వచ్చాయి. 2019లో బ్యాంక్‌లో ఉన్న నిధులు రూ. 6,059 కోట్లు కాగా.. గత ఐదేళ్లలో ఆ మొత్తం రూ. 20 వేల కోట్లు దాటింది. రాష్ట్ర సంఘాలకు, ఇతరత్రా చెల్లింపులు పోను నికర ఆదాయంగా తేలింది. 2022-23లో బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 16,493 కోట్లు ఉండగా.. ఆ తర్వాతి ఏడాదికి అది రూ. 4,193 కోట్లు అంటే సుమారు 25 శాతం పెరిగి రూ. 20,686 కోట్లకు చేరుకొంది. బయట ఎక్కువ మ్యాచ్‌లు జరగడంతో మీడియా హక్కుల ఆదాయం 67.8 శాతంమేర తగ్గినా.. వివిధ పెట్టుబడుల ద్వారా అదనంగా రూ. 453.4 కోట్ల రెవెన్యూ లభించింది. మొత్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి బోర్డు రూ. 1623 కోట్ల మిగులును నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఇది రూ. 1168 కోట్లుగా ఉంది. ఇన్‌కంట్యాక్స్ కోసం రూ. 3 వేల కోట్లను పక్కనబెట్టింది.

## సబలెంక కేక

ఈ ఏడాది రెండు గాండ్‌స్లామ్స్ ఫైనల్స్‌లో రన్నరప్‌కే పరిమితమైనా, పట్టు వదలని అరియానా సబలెంక.. మూడో ప్రయత్నంలో ఫలితాన్ని రాబట్టింది. డిఫెండింగ్ చాంపియన్ హెూదాలో యూఎస్ ఓపెన్ టైటిల్ నిలబెట్టుకొని రికార్డు సృష్టించింది. తుదిపోరులో అమెరికా స్టార్, ఎనిమిదో సీడ్ అమందా అనిసిమోవాను చిత్తు చేసిన సబలెంక.. కెరీర్‌లో రెండో యూఎస్ ఓపెన్, ఓవరాల్‌గా నాలుగో గ్రాండ్‌స్లామ్‌ను ఖాతాలో వేసుకొంది. న్యూయార్క్: డిఫెండింగ్ చాంప్ అరియానా సబలెంక యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకొంది. ఈ క్రమంలో సెరెనా విలియమ్స్ (2012-14) తర్వాత ఇక్కడ వరుసగా రెండోసారి విజేతగా నిలిచిన తొలి క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. ఆదివారం జరిగిన



మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సబలెంక (బెలారస్) 6-3, 7-6(3)తో స్థానిక స్టార్ అమందా అనిసిమోవాపై వరుస సెట్లలో నెగ్గింది. గంటా 34 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో అనిసిమోవా 22 విన్నర్లు కొడితే.. సబలెంక 13 మాత్రమే సంధించింది.

# బిజినెస్



## గణేష్ చతుర్థితో దేశంలో ఎన్ని వేల కోట్ల బిజినెస్ జరిగిందంటే..




%దేశంలో గణేష్ చతుర్థి అంటే రంగు రంగుల పందిళ్లు, డీజే మోతలు, భక్తితో కూడిన ఉత్సాహం గుర్తుకొస్తాయి. కానీ ఈ పండగ కేవలం భక్తి, సంస్కృతి మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు.%ఎందుకంటే ఈ ఏడాది గణేష్ చతుర్థి సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ అంచనా వేసింది. గత ఏడాది రూ.25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది.

విగ్రహాలే రూ. 1000 కోట్ల వ్యాపారం

%జూ×ు% జాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా చెప్పినట్లు, గణేష్ చతుర్థి సమయంలో ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. అంతేకాదు పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయ్యింది. ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి.

పందిళ్లతో రూ. 10,000 కోట్ల ఖర్చు

ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షల గణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్క మహారాష్ట్రలోనే 7 లక్షల పందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ. 50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు.

టూరిజం, రిటైల్‌కు ఊపు

గణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతోనే ఆగలేదు. ఈ పండగ స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారాలకు రూ. 2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు రూ. 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి.

ఎకానమీకి గణపతి బూస్ట్

గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని %జూ×ు% సెక్రటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని % అంచనా వేసింది.

## మరింత ఖరీదైనదిగా ఫుడ్ డెలివరీ..జీఎస్టీ కారణంగా ఫీజు పెంపు తప్పదా




ఎప్పటిలాగే ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారా. అయితే ఈ కొత్త రేట్ల గురించి ఓసారి తెలుసుకోండి. ఎందుకంటే జొమాటో స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు తమ ప్లాట్‌ఫాం ఫీజులను ఇప్పటికే పెంచేశాయి. దీంతోపాటు సెప్టెంబర్ 22 నుంచి డెలివరీ ఛార్జీలపై 18% జీఎస్టీ కూడా విధించబోతోంది. దీంతో కస్టమర్లపై అదనపు భారం పడనుంది.జొమాటో, స్విగ్గీ, మ్యాజిక్‌పిన్‌లు తమ సేవలను మెరుగుపరచడానికి, ఆపరేషన్ ఖర్చులను భరించడానికి ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచాయి. ఇప్పుడు స్విగ్గీ కొన్ని మార్కెట్లలో ఫీజును రూ.15 చేసింది. జొమాటో రూ.12.50 (జీఎస్టీ లేకుండా) వసూలు చేస్తోంది. మ్యాజిక్‌పిన్ కూడా ఆర్డర్‌కు రూ.10 ఫీజు నిర్ణయించింది. ఇవి కాకుండా, డెలివరీ ఛార్జీలపై కొత్తగా వచ్చిన 18% జీఎస్టీ వల్ల జొమాటో యూజర్లకు సుమారు రూ.2, స్విగ్గీ యూజర్లకు రూ.2.6 ఎక్స్‌ట్రా ఖర్చు అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.మ్యాజిక్‌పిన్ (%మీఘ్రత్రఅఎజూఅఅ%) మాత్రం మా ఫీజులపై ఈ జీఎస్టీ మార్పు ప్రభావం చూపదని చెబుతోంది. మేం ఇప్పటికే 18% జీఎస్టీ చెల్లిస్తున్నాం. మా ప్లాట్‌ఫాం ఫీ ఆర్డర్‌కు రూ.10గానే ఉంటుందని ప్రకటించింది. ఇది మిగతా ఫుడ్ డెలివరీ యాప్‌లతో పోలిస్తే తక్కువే అని ప్రకటించింది. ప్లాట్‌ఫామ్ ఫీజులు ఫుడ్ డెలివరీ కంపెనీలకు అదనపు ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. డెలివరీ బాయ్స్ జీతాలు, టెక్నాలజీ మెయింటెనెన్స్, కస్టమర్ సపోర్ట్ వంటి ఖర్చులను భరించడానికి ఈ ఫీజులు ఉపయోగపడతాయని సంస్థలు చెబుతున్నాయి. కానీ, ఈ ఫీజుల పెంపు మధ్యతరగతి కస్టమర్లకు ఆర్డర్ ఖర్చును పెంచుతోంది. ముఖ్యంగా, ఫెస్టివల్ సీజన్‌లో ఇలాంటి పెంపు కాస్త ఇబ్బందిగానే అనిపిస్తుంది.ఒక ఆర్డర్‌కు రూ.10–15 ప్లాట్‌ఫాం ఫీ, అంతకు మించి రూ.2–3 జీఎస్టీ ఛార్జీలు అదనంగా కట్టాల్సి వస్తుంది. ఒకవేళ మీరు వారంలో 4 సార్లు ఫుడ్ ఆర్డర్ చేస్తే, నెలకు ఈ ఎక్స్‌ట్రా ఫీజుల వల్ల రూ.100–150 అదనంగా ఖర్చు అవుతుంది.

## లాభాలతో ప్రారంభం.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

%జీఎస్టీ సంస్కరణలు దేశీయ సూచీలకు మంచి బూస్టింగ్ ఇస్తున్నాయి. జీఎస్టీ నూతన సంస్కరణలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు ఈ వారాన్ని కూడా లాభాలతో ప్రారంభించాయి. ఈ నెల 12వ తేదీన ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదల కాబోతున్నాయి. ఇక, జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తాయని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయి (గత శుక్రవారం ముగింపు (80, 710)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లు లాభపడి 81 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 102 పాయింట్ల లాభంతో 80, 813 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 42 పాయింట్ల లాభంతో 24, 783 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, సోనా బీఎల్‌డబ్ల్యూ, టాటా




మోటార్స్, సెయిల్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. అంబర్ ఎంటర్‌ప్రైజెస్, వేదాంత, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, అవెన్యూ సూపర్ మార్కెట్, సుప్రీమ్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 377 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 6 పాయింట్ల స్వల్ప లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.27గా ఉంది.

## 25,000 వద్ద అప్రమత్తం



నిఫ్టీ గత వారం పాజిటివ్ ధోరణిలోనే ప్రారంభమై కీలక స్థాయి 25,000 వరకు వెళ్లినా రియాక్షన్‌కు లోనయింది. చివరికి వారం మొత్తానికి 314 పాయింట్ల లాభంతో 24,740 వద్ద ముగిసింది. నిఫ్టీ వారం మధ్య స్థాయిలో ముగియడం అప్రమత్త, అనిశ్చిత ధోరణి సంకే తం. మార్కెట్ గత కొద్ది వారాల్లో పరిమిత పరిధిలో చిక్కుకుని 25,000 స్థాయిలో సైడ్‌వేస్ ధోరణిలో ట్రేడయింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు కూడా అదే ధోరణి ప్రదర్శించాయి. నిఫ్టీ గత వారం 25,000 వద్ద నిలదొక్కుకోవడంలో విఫలం కావడం, శుక్రవారం అమెరికన్ ఈక్విటీ మార్కెట్లలో ఏర్పడిన బలహీనత కారణంగా ఈ వారంలో ఇండెక్స్ 25,000 కన్నా పైన దృఢంగా నిలబడితే తప్ప అప్రమత్త ధోరణి ప్రదర్శించే ఆస్కారం ఉంది.%బుల్లిష్ స్థాయిలు: మైనర్ పాజిటివ్ ట్రెండ్ కోసం నిఫ్టీ మైనర్ నిరోధం 24,850 కన్నా పైన నిలదొక్కుకోవాలి. స్వల్పకాలిక ప్రధాన నిరోధం 25,000. ఆ పైన నిలదొక్కుకున్నప్పుడే స్వల్పకాలిక పాజిటివ్ సూచన వెలువడుతుంది.బేరిష్ స్థాయిలు: ప్రస్తుత స్థాయి 24,700 వద్ద నిలదొక్కుకోవడంలో విఫలమైతే బలహీనత సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 24,500. భద్రత కోసం ఇక్కడ నిలదొక్కుకోవాలి. విఫలమైతే స్వల్పకాలిక బలహీనత ఏర్పడుతుంది. స్వల్పకాలిక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ గత వారం 460 పాయింట్ల మేరకు రికవరీ సాధించి 54,115 వద్ద ముగిసింది

## స్థిరంగా బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 8న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 08, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 99, 440కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 08, 610కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 99, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 08, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 99, 440కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## మిశ్రమ ధోరణిలోనే..



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మిశ్రమ ధోరణిలో సాగే అవకాశం కనిపిస్తోంది. జీఎస్టీ సంస్కరణలు చోదక శక్తిగా పనిచేస్తున్నప్పటికీ అమెరికా సుంకాలు, ట్రంప్ పదేపదే బెదిరింపు వైఖరితో ప్రకటనలు చేస్తుండటంతో పాటు అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొనటం సూచీలకు సరైన దిశ లభించటం లేదు. ప్రస్తుతం మైనింగ్, వినియోగం, మెటల్స్, ఆటో, ఎలక్ట్రికల్స్ రంగాలు మాత్రమే బలాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఇన్వెస్టర్లు ఆయా రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్న షేర్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. అయితే రిస్క్, రివార్డును బట్టి ముందుకు వెళ్లటం మంచిది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006